ADMISSIONS ARE IN PROGRESS 2024-25
Secretary & Correspondent
Bikki Venkateshwarlu
M.Sc (Physicis), M.Ed.
Join your kids with us & Empower their Academic Excellence with Ethical Foundations
INDIRA VIDYALAYA
Nursery to VII class, English Medium
Near Bodrai, Mahabubabad.
Cell: 9701912300, 9705412300

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 93 | గురువారం 3-04-2025 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..

# మోదీ దిగి రావాలి

- 42% బీసీ రిజర్వేషన్లకు అనుమతించాలి.. లేదంటే ప్రధాని గద్దె దిగాలి
- ఉద్యమం దేశమంతా కార్చిచ్చులా వ్యాపిస్తుంది
- బీసీల ఆగ్రహ జ్వాలలకు బీజేపీ మసి అవుతుంది - దేశాన్ని జాగ్రత్తపరుస్తాం.. అన్ని పార్టీల్ని ఏకం చేస్తాం
- బండి సంజయ్ ప్రాణాలొద్దు.. రిజర్వేషన్లు ఇస్తే చాలు - ఢిల్లీ బీసీ పోరుగర్జన సభలో సీఎం రేవంత్‌రెడ్డి

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 2:** తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అనుమతించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. లేదంటే బీసీల ఆగ్రహ జ్వాలలకు బీజేపీ మసి అవుతుందని హెచ్చరించారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్లకు అనుమతి ఇవ్వకపోతే.. ఇది దేశమంతా కార్చిచ్చులా వ్యాపిస్తుందని, నిప్పురవ్వయి రగులుతుందని అన్నారు. "దేశం నలుమూలలా జాగృతం చేస్తాం. దేశంలోని అన్ని రాజకీయ పార్టీలను, సంఘాలను ఏకం చేస్తాం. మీరు ఢిల్లీ గద్దె మీద ఎలా ఉంటారో చూస్తాం. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇవ్వనందుకు తండ్రీ కొడుకుల ఉద్యోగాలు ఊడగొట్టినం. మీరు బీసీల రిజర్వేషన్లు ఇవ్వకపోతే చూస్తూ ఊరుకోం. మీరు మా డిమాండ్‌కు దిగి అయినా రావాలి. లేదంటే గద్దె దిగి అయినా పోవాలి. బీసీ ముసుగులో మీరు ఎక్కువకాలం ప్రభుత్వాన్ని ఏలలేరు" అని రేవంత్‌రెడ్డి అన్నారు. బీసీ రిజర్వేషన్లను దేశవ్యాప్తంగా అమలు చేస్తారో లేదో తమకు అవసరం లేదని, కానీ.. తెలంగాణలో అనుమతి ఇవ్వకపోతే మాత్రం ఎర్రకోటపై జెండా ఎగరేసి సాధించుకుంటామని ప్రకటించారు. విద్య, ఉద్యోగాలతోపాటు చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు పెంచుతూ తెలంగాణ శాసనసభ ఆమోదించిన బిల్లులను 9వ షెడ్యూల్‌లో చేర్చాలని కోరుతూ బుధవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన 'బీసీ పోరుగర్జన' సభలో సీఎం రేవంత్ ప్రసంగించారు. తమ నేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రలో భాగంగా కులగణన చేపట్టి కులాల లెక్కలు తేలుస్తామంటూ ప్రజలకు మాట ఇచ్చారని, దానిని తాము తెలంగాణలో అమలు చేశామని చెప్పారు. రాహుల్‌గాంధీ మాట ఇస్తే.. దానిని నిలబెట్టాల్సిన బాధ్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్తపైనా ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అందుకే తాను ఏ సామాజికవర్గమైనా, తనపై ఏ ఒత్తిడి ఉన్నా.. రాహుల్‌గాంధీ మాటను నిలబెట్టడానికే ప్రాధాన్యమిచ్చానని తెలిపారు. తెలంగాణలో అధికారం చేపట్టి వంద రోజులు గడవక ముందే బలహీనవర్గాల లెక్కలు తేల్చేందుకు శాసనసభలో తీర్మానం చేశామని, కులగణన పూర్తిచేసి ఆ వివరాలను 2024 ఫిబ్రవరి 4న శాసనసభలో పెట్టామని పేర్కొన్నారు. అందుకే ఫిబ్రవరి 4ను సోషల్ జస్టిస్ డేగా ప్రకటించామన్నారు. చట్టసభల్లో రిజర్వేషన్లు రావాలన్నా, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కొనసాగాలన్నా.. కులాల లెక్కలు తేలాలని న్యాయస్థానాలు చెప్పాయని గుర్తు చేశారు. అందుకే జగగణనలో కులగణన జరగాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోందన్నారు. దేశంలో ఏయే కులాల జనాభా ఎంత ఉందో లెక్క తేలాలని, దామాషా ప్రకారం నిధులు, నియామకాలు చేపట్టాలని కాంగ్రెస్ నిర్ణయించిందని తెలిపారు. ఇది కాంగ్రెస్ పార్టీ విధానపరమైన నిర్ణయమని, కాంగ్రెస్ ఒక్కసారి హామీ ఇస్తే అమలు చేసి తీరుతుందని స్పష్టం చేశారు. తెలంగాణలో చేసి చూపించామన్నారు. గుజరాత్ సహా బీజేపీ అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలోనూ కులగణన చేయలేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.



దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో బీసీల జనాభా 56.36 శాతంగా తేల్చామని, దేశానికి దిక్సూచిగా నిలుస్తున్నామని తెలిపారు. స్థానిక సంస్థల్లోనే కాకుండా.. విద్య, ఉద్యోగావకాశాల్లోనూ 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని భావిస్తున్నట్లు చెప్పారు. బీసీల నుంచి ఐఏఎస్, ఏపీఎస్ సహా అన్ని క్యాటగిరీల ఉద్యోగులు వచ్చి ప్రభుత్వ పాలనలో భాగస్వాములు కావాలని కాంగ్రెస్ ఆశిస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్రాభివృద్ధిలో బీసీలను ముందువరుసలో నిలిపేందుకే రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయించామన్నారు. బీసీలది ధర్మమైన కోరిక అని, దానిని నెరవేర్చడానికి ప్రభుత్వాలు ముందుకు రావాల్సిన బాధ్యత ఉందని సీఎం అన్నారు. కానీ, బీజేపీ అందుకు సిద్ధంగా లేదని, ఆ పార్టీ విధానపరమైన ఆలోచనే బలహీన వర్గాలకు వ్యతిరేకమని ఆరోపించారు. దేశంలో బలహీన వర్గాల లెక్క తేలాలని భావించి మొరార్జీ దేశాయ్ ఏర్పాటు చేసిన మండల్ కమిషన్‌పై బీజేపీ కుట్ర చేసి.. కమండల్ యాత్ర మొదలు పెట్టిందని రేవంత్ ఆరోపించారు. ఇప్పుడు ప్రధానిగా ఉన్న నరేంద్రమోదీ.. ఆ కమండల్ ప్రతినిధేనన్నారు. బలహీన వర్గాలను బలోపేతం చేయడానికి బీజేపీ వ్యతిరేకమన్నారు. అందుకే.. బలహీన వర్గాల లెక్క తేల్చాల్సి వస్తుందనే 2021లో చేయాల్సిన జనాభా లెక్కలను చేయలేదన్నారు. రాహుల్‌గాంధీ కులగణన చేయాలనడంతో 2025 వచ్చినా జనగణన చేయకుండా వాయిదా వేస్తున్నారని మండిపడ్డారు. ఇది బీసీల సమస్య మాత్రమే కాదని, యావత్ బహుజనుల సమస్య అని తెలిపారు. అందుకే.. బహుజనులంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. దేశ ప్రధానిగా మోదీ బలహీన వర్గాల ప్రజల గుండెచప్పుడు వినాలని, అంతేతప్ప.. చట్టం, అధికారం చేతిలో ఉందని ఆధిపత్యం చెలాయిస్తే ఊరుకునేది లేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తాము ఇతర రాష్ట్రాల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరడం లేదని, తెలంగాణలో అమలు చేసేందుకు అనుమతి కోరుతున్నామని చెప్పారు. ఈ విషయంపై తెలంగాణకు చెందిన కిషన్‌రెడ్డి, బండి సంజయ్, ధర్మపురి అరవింద్‌ను తమ వాళ్లు కలిసినా.. వారు స్పందించలేదని, అందుకే ఢిల్లీకి వచ్చామని అన్నారు. బీసీలకు 42 రిజర్వేషన్లకు అనుమతిస్తే ప్రధాని మోదీని తానే తెలంగాణకు పిలిచి పార్టీలకతీతంగా 10 లక్షల మందితో బహిరంగ సభ ఏర్పాటు చేసి సన్మానం చేస్తానన్నారు.

లేదంటే ఢిల్లీ నుంచి గల్లీల్లోకి వచ్చినప్పుడు తమ చేతికి దొరుకుతారని చెప్పారు. ప్రధాని గద్దె దిగిరాకుంటే, గ్రామాల్లో గద్దెలు కూలుతాయని హెచ్చరించారు. చట్టసభల్లో మెజారిటీ లేకపోయినా.. ఎన్నో చట్టాలు చేశారని, బీసీ రిజర్వేషన్లపై మాత్రం ఎందుకిలా వ్యవహరిస్తున్నారని ప్రశ్నించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రాణాలివ్వాల్సిన పనిలేదని, బీసీ రిజర్వేషన్లకు అనుమతిస్తే చాలునని రేవంత్ అన్నారు. తాము ఇక ఢిల్లీకి వచ్చేది లేదని, ప్రధాని మోదీయే గల్లీలకు రావాల్సి వస్తుందని చెప్పారు. "బీసీల ఆవేదనను మోదీ వినకుంటే మన బలమేంటో చూపించాలి. ధర్మమైన కోరిక కోసం 10 లక్షల మందితో పరేడ్ గ్రౌండ్‌లో ధర్మయుద్ధం ప్రకటించండి. మీకు నేను అండగా నిలుస్తాను. మన బలమేంటో చూపిద్దాం. మోదీ దిగిరాకుంటే.. మనల్ని తక్కువ అంచనా వేస్తే... ఎర్రకోట మీద జెండా ఎగరేద్దాం. రిజర్వేషన్లు సాధించుకుందాం" అని రేవంత్ అన్నారు.

# నియోజకవర్గానికి లక్షమంది తరలింపు

**రజతోత్సవాలపై నియోజకవర్గాల వారీగా సమావేశాలు**

**మెదక్, నిజామాబాద్ నేతలకు కెసిఆర్ సూచన**



**గజ్వేల్,ఏప్రిల్2:** భారత రాష్ట్ర సమితి పార్టీ రజతోత్సవ మహాసభ సందర్భంగా నియోజక వర్గాల వారీగా సన్నాహక సమావేశాలు నిర్వహించాలని నేతలకు పార్టీ అధినేత కెసిఆర్ సూచించారు. సభఏర్పాట్లపై ఆ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఎర్రవెల్లిలోని నివాసంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాల ముఖ్యనేతలు సమావేశానికి హాజరయ్యారు. ఈ నెల 27న జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లపై కేసీఆర్ పార్టీ నేతలకు దిశానిర్దేశంచేశారు. నియోజకవర్గానికి లక్ష మందికి తగ్గకుండా సభకు తరలించేలా ప్రణాళిక రూపొందించాలన్నారు. మహాసభ ప్రజలకు మనోధైర్యం వచ్చేలా ఉండాలని.. మహాసభకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు- చూసుకోవాలని నేతలకు సూచించారు. సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ రావు, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు, సిద్దిపేట జిల్లా పార్టీ అధ్యక్షుడు కే ప్రభాకర్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు చింత ప్రభాకర్, మాణిక్ రావు, మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ్ రెడ్డి, సునీత లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరీ సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు క్రాంతి కిరణ్, భూపాల్ రెడ్డి, పార్టీ నేతలు జైపాల్ రెడ్డి, ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు. ఉమ్మడి నిజామాబాద్‌కు చెందిన నేతలు, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, గణేశ్ గుప్తా, గంప గోవర్ధన్, జాజుల సురేందర్, హనుమంత్ షిండే, నిజామాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షుడు ఆశన్న గారిజీవన్ రెడ్డి, కామారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు ముజీబుద్దీన్, ఆయేషా షకీల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్రిక్తంగా హెచ్‌సీయూ ప్రాంతాలు

**విద్యార్థులను చితకబాదిన పోలీసులు**

హైదరాబాద్, ఏప్రిల్2:



హెచ్‌సీయూ భూములను కాపాడుకోవడం కోసం రేవంత్ రెడ్డి సర్కార్‌పై హెచ్‌సీయూ విద్యార్థులు పోరుబాట కొనసాగిస్తూనే ఉన్నారు. జీవ వైవిధ్యాన్ని కాపాడాలంటూ నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇక బుధవారం ఉదయమే హెచ్‌సీయూ క్యాంపస్‌ను వేలాది మంది పోలీసులు చుట్టుముట్టారు. క్యాంపస్ చుట్టూ బారికేడ్లు ఏర్పాటు చేశారు. యూనివర్సిటీ లోపలికి బయటి వ్యక్తులను రానివ్వకుండా, విద్యార్థులను బయటకు రానివ్వకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బుధవారం ఉదయం హెచ్‌సీయూ క్యాంపస్‌లో ప్రొఫెసర్లు, విద్యార్థులు నిరసన చేపట్టారు. ఈ క్రమంలో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ప్రొఫెసర్లు, విద్యార్థులపై పోలీసులు లాఠీలు ఝుళిపించారు. దొరికిన విద్యార్థులను దొరికినట్లు లాఠీలతో చితకబాదారు. పోలీసుల తీరుపై ప్రొఫెసర్లు విద్యార్థులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రేవంత్ సర్కార్‌కు వ్యతిరేకంగా నినదిస్తూ, పోలీస్ జులుం నశించాలని నినాదాలు చేశారు. దీంతో హెచ్‌సీయూ క్యాంపస్‌లో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది.

## సర్దార్ సర్వాయి పాపన్న
# ధీరత్వానికి ప్రతీక : కేటీఆర్

హైదరాబాద్, ఏప్రిల్2:



తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి, ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా కేటీఆర్ నివాళులర్పించారు. రాజకీయ, సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి ఎనలేనిది అని కొనియాడారు. సర్వాయి పాపన్న గొప్పతనాన్ని చాటడానికి ప్రతి ఏటా వారి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలని అప్పటి కేసీఆర్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని కేటీఆర్ గుర్తు చేశారు. ఆ పోరాటయోధుడి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నాను అని పేర్కొన్నారు. జోహార్ సర్వాయి పాపన్న! అని కేటీఆర్ నినదించారు.

**సబ్బండ వర్గాల సమానత్వానికి పాటుపడిన పాపన్న :హరీశ్‌రావు**

బహుజన పోరాట యోధుడు, సబ్బండ వర్గాలకు రాజకీయ, సామాజిక సమానత్వం కోసం పాటుపడిన వీరుడు సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఘన నివాళులర్పించారు. పాపన్న గౌడ్ స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు చాటేలా ప్రతి ఏటా వారి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేలా నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించారు. పాలనలో సబ్బండ వర్గాలను భాగస్వామ్యం చేసి, వేలాది మంది దళిత, బహుజన బిడ్డలను నాయకులుగా తీర్చిదిద్దింది బీఆర్ఎస్ ప్రభుత్వం. బహుజనుల సంక్షేమం కోసం అనేక విప్లవాత్మకమైన పథకాలు, కార్యక్రమాలు అమలు చేసి వారి అభ్యున్నతికి పాటు పడింది. పాపన్న గౌడ్ గొప్ప సేవలను స్మరించుకుంటూ, వారి స్ఫూర్తితో ముందుకు సాగుదాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# రియల్ ఎస్టేట్ కోసమే సెంట్రల్ వర్సిటీ భూములు

**కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు బిఆర్ఎస్ ఫిర్యాదు**

**భూములను కాపాడాలన్న ఎమ్మెల్సీ దాసోజ్ శ్రవణ్**

**ఢిల్లీ పెద్దలకు కప్పం కోసమేనని ఎర్రోళ్ల శ్రీనివాస్ ఆరోపణ**

**న్యూఢిల్లీ/హైదరాబాద్,ఏప్రిల్2:** రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్ కోసం సెంట్రల్ యూనివర్సిటీని సీఎం రేవంత్‌రెడ్డి విధ్వంసం చేస్తున్నాడని ఎమ్మెల్సీ దాసోజు శ్రావణ్ మండిపడ్డారు. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను బీఆర్ఎస్‌వీ, హెచ్‌సీయూ విద్యార్థులతో పాటు ఎమ్మెల్సీ కలిశారు. భూములను కాపాడాలని కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కేటీఆర్ ఆదేశాల మేరకు కేంద్రమంత్రిని కలిశామన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ.. మానవత్వం లేకుండా కర్కషత్వంతో రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ-లో 400 ఎకరాలను విధ్వంసం చేస్తున్నారని.. రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్ కోసం యూనివర్సిటీ-ని విధ్వంసం చేస్తున్నారన్నారు. భూములను కాపాడుతామని కేంద్రమంత్రి హామీ ఇచ్చారని.. భారత జాతీయ పక్షి నెమళ్లు కాపాడాలని ఘోషిస్తున్నాయన్నారు. సుప్రీంకోర్టులో హెచ్‌సీయూ భూములు గెలవగానే.. వాటిని తాకట్టు-పెట్టి రూ.20వేలకోట్ల అప్పు తెచ్చారని.. శత్రుదేశాలపై యుద్ధం చేసినట్లు- హెచ్‌సీయూపై సీఎం, రాష్ట్ర ప్రభుత్వం దాడి చేస్తోందని విమర్శించారు. సీఎం రేవంత్ నీచంగా వ్యవహరిస్తున్నారని.. ఒక జింకను చంపితే ఐదేళ్ల శిక్ష సల్మాన్ ఖాన్‌కు పడితే.. వందల నెమళ్లు.. జింకలను చంపుతున్న రేవంత్‌రెడ్డికి ఎన్నేళ్ల శిక్ష పడాలని ప్రశ్నించారు. రియల్ ఎస్టేట్ బ్రోకర్ లా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని.. యూనివర్సిటీ- విధ్వంసంపై రాహుల్ గాంధీ స్పందించాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి రాజ్యంలో నోరులేని మృగాలు, పేదలు బతకొద్దా? అంటూ నిలదీశారు. ఇదిలావుంటే ఢిల్లీ బాసుల జేబులు నింపేందుకు.. గల్లీలో భూములను తెగనమ్ముతున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్ మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థులపై లాఠీచార్జ్‌ని ఖండిస్తున్నామన్నారు. విద్యార్థుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ప్రభుత్వం చర్యలు ఉన్నాయని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులపై లాఠీఛార్జ్ జరిగినట్లుగా సెంట్రల్ యూనివర్సిటీలోనూ లాఠీఛార్జ్ జరుగుతుందని మండిపడ్డారు. విద్యార్థులను గదుల్లోకి వెళ్లి లాక్కొచ్చి కొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సెంట్రల్ యూనివర్సిటీ-లో ఒక్క తెలంగాణలే లేరని.. దేశ నలుమూలల నుంచి ఇక్కడికి వచ్చి చదువుకుంటు-న్నారని.. విద్యార్థులపై పెట్టిన కేసులు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల పోరాటానికి తమ మద్దతు ఉంటుందని ప్రకటించారు. భట్టి, శ్రీధర్‌బాబు సెంట్రల్ యూనివర్సిటీ లోనే చదివారని.. సెంట్రల్ యూనివర్సిటీపై భట్టి, శ్రీధర్ బాబుకు ప్రేమ లేదా? అని నిలదీశారు. కేసీఆర్‌ను, బీఆర్ఎస్ పార్టీని తిట్టడం తప్ప కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎజెండా లేదని విమర్శించారు. ఢిల్లీ బాసుల జేబులు నింపేందుకే గల్లీలో భూములు అమ్ముతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీలో సీఎం, పీసీసీ, మంత్రి పదవులు, ఎమ్మెల్యే కావాలంటే పేమెంట్ ఇవ్వాల్సిందేనని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యం అంటూ ఇందిరమ్మను అవమానించారని.. తెలంగాణ, ఆంధ్రా ఉద్యమంలో ఇందిరా గాంధీ సెంట్రల్ యూనివర్సిటీ-స్థాపించారని.. సెంట్రల్ యూనివర్సిటీలో ఇందిరాగాంధీ నాటిన మొక్కను తీసిన కలుపు మొక్కలు మీరు అంటూ ధ్వజమెత్తారు. 400 ఎకరాల భూమిని వేలం వేసే విధంగా ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని ఆరోపించారు. దామగుండంలో అడవులను మొత్తం నరికారని.. అంబేద్కర్ యూనివర్సిటీ భూములను కొల్లగొట్టాలని చూస్తున్నారన్నారు. హెచ్‌సీయూ భూములపై ప్రభుత్వం కన్నుపడిందని.. నాటి చంద్రబాబు.. నేటి రేవంత్ రెడ్డి పాలనకు తేడా లేదన్నారు.

## అమీన్‌పూర్ పిల్లల మృతి కేసును
# ఛేదించిన పోలీసులు

**వివాహేతర మోజులో పడి పిల్లలు, భర్తను చంపాలని కుట్ర**

**పెరుగు అన్నం తినకపోవడంతో బయటపడ్డ భర్త**

**విచారణలో విస్తుపోయే నిజాలు**

**హైదరాబాద్, ఏప్రిల్2:** వివాహేతర సంబంధాల కోసమే ఎంతకైనా తెగిస్తున్నారు. కట్టుకున్న భర్త, కన్న పిల్లలను సైతం చంపటానికి వెనుకాడటం లేదు. ఈ నేపథ్యంలోనే అమీన్‌పూర్ పిల్లల మృతి కేసును పోలీసులు ఛేధించారు. ముగ్గురు పిల్లల మృతి కేసులో తల్లే విలన్ అని గుర్తించారు. విషం పెట్టి కడుపున పుట్టిన ముగ్గురు పిల్లలను తల్లే పాశవికంగా అంతమొందించినట్లు తేల్చారు. వివాహేతర సంబంధం మోజులో ముగ్గురు పిల్లలను హత్య చేసిందని నిర్ధారించారు. గత నెల 27న పిల్లలకు పెరుగన్నంలో విషం పెట్టిందని.. తాను కూడా భోజనం చేసి అస్వస్థతకు గురైనట్టు నాటకం ఆడిందని పోలీసులు తేల్చారు. విచారణలో నిజం బయటపడటంతో తల్లి రజితను అరెస్ట్ చేశారు. భర్తను కూడా చంపాలని ఆమె డిసైడయ్యింది. అయితే అతను పెరుగన్నం తినకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. హైదరాబాద్ శివారు అమీన్‌పూర్‌లో జరిగిన ఈ ఘటన చాలా సంచలనం సృష్టించింది. ముందుగా భర్తను అనుమానించారు పోలీసులు. లోతైన దర్యాప్తు తర్వాత భార్య రజిత బాగోతం బయటపడింది. కొన్నాళ్ల క్రితం రజిత టెన్త్ క్లాస్‌మేట్స్ గెట్ టుగెదర్‌కు వెళ్లింది. అక్కడ ఓ స్నేహితుడితో పరిచయం వివాహేతర సంబంధానికి దారి తీసింది. ఈ సంబంధానికి పిల్లలు అడ్డొస్తున్నారనే కారణంతో వాళ్లను చంపాలని ప్లాన్ చేసింది. ఫిబ్రవరి 27 శుక్రవారం రాత్రి పిల్లలకు పెరుగన్నంలో విషం పెట్టి తినిపించింది. భర్త చెన్నయ్య ఆరోజు పెరుగు తినకుండా భోజనం ముగించాడు. తర్వాత వాటర్ ట్యాంకర్ డ్రైవింగ్ పనిపై బయటకు వెళ్లిపోయాడు. తిరిగొచ్చాక చూస్తే పిల్లలు విగతజీవులుగా పడి ఉన్నారు. ముగ్గురు పిల్లలు ప్రాణాలు కోల్పోయారు. 12 ఏళ్ల సాయికృష్ణ, 10 ఏళ్ల మధు ప్రియ, 8 ఏళ్ల గౌతమ్ మృతితో తీవ్ర విషాదం నెలకొంది.

# భారత రాజ్యాంగ పరిరక్షణ-మనందరి బాధ్యత

## పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



తొలి సమయం తొర్రూరు ఏప్రిల్02

దేశ ప్రజలందరూ భారత రాజ్యాంగ పరిరక్షణలో భాగస్వామ్యమవ్వాలి. రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడి పై ఉంది.. ఈ ఉద్దేశ్యంతో, ఏఐసీసీ మరియు పీసీసీ ఆదేశాల మేరకు రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామం నుండి బురహాన్ పల్లి గ్రామం వరకు "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్" రాజ్యాంగ పరిరక్షణ సన్నాహ సమావేశం మరియు పాదయాత్ర కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి మరియు వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు..పాదయాత్ర కాట్రపల్లి గ్రామం నుండి భురహాన్ పల్లి వరకు కొనసాగగా, ప్రజలు, మహిళలు కోలాట నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. కిలోమీటర్ల మేర సాగిన ఈ పాదయాత్ర "భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం, దేశాన్ని పరిరక్షించుకుందాం" అనే నినాదాలతో విజయవంతంగా ముగిసింది..ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి మాట్లాడుతూ %భారత రాజ్యాంగ అమలుకు 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్‌ను అవమానించే విధంగా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా "జై బాపు, జై భీమ్" కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలియజేశారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయాన్ని సాధించేందుకు రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు..చేతిలో గాంధీ, అంబేద్కర్ చిత్ర పటం పట్టుకొని పాదయాత్రలో పాల్గొన్న ప్రజలందరికీ ఎమ్మెల్యే గారు కృతజ్ఞతలు తెలియజేశారు. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే ఆదర్శంగా నిలిచిన గొప్ప రాజ్యాంగమని, దానిని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైనా ఉందని గుర్తు చేశారు. రాజ్యాంగ పరిరక్షణకు అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, బ్లాక్ మండల నాయకులు, స్థానిక ప్రజలు, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు

### ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



తొలి సమయం పాలకుర్తి ఏప్రిల్2

పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో పాలకుర్తి శాసనసభ్యురాలు గౌరవనీయ శ్రీమతి యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, పాపన్న గౌడ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఘన నివాళులు అర్పించారు.. ఎమ్మెల్యే మాట్లాడుతూ..సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారు తెలుగు ప్రజల గర్వించదగ్గ మహానుభావులలో ఒకరని, ఆయన జీవితంలోని గొప్ప త్యాగాలు, పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శమని తెలిపారు. ప్రజల హక్కుల కోసం పోరాడిన గొప్ప యోధుడిగా ఆయన చరిత్రలో నిలిచారని గుర్తు చేశారు.పాపన్న గారి జీవితం మనకు ధైర్యం, నిబద్ధత, న్యాయ పోరాటం వంటి విలువలను నేర్పుతుందని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి సేవలను గుర్తించి, ఆయన పేరు చరిత్రలో నిలిచిపోయేలా ఎన్నో కార్యక్రమాలు చేపడుతోందని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు, పాపన్న గౌడ్ గారి అభిమానులు, యువత, గ్రామస్తులు పాల్గొని, మహానుభావుని సేవలను స్మరించుకున్నారు.

# దాట్ల గ్రామంలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభం

### డోర్నకల్ శాసనసభ్యుడు రామచంద్రనాయక్



తొలి సమయం దంతాలపల్లి ఏప్రిల్ 2

దంతాలపల్లి మండలం దాట్ల గ్రామంలో సన్న బియ్యం పంపిణి పథకాన్ని ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రాంచంద్రునాయక్ ప్రారంభించాడు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు.. ఏఎంసి వైస్ చైర్మన్ తోర్రూర్ %ఉ%దంతాలపల్లి మండల అధ్యక్షులు గుగులోత్ భట్టు నాయక్. పిఎసిఎస్ చైర్మన్ సంపెట రాము గౌడ్.బ్లాక్ అధ్యక్షులు రాజశేఖర్ జిల్లా నాయకులు గురుపాల్ రెడ్డి.లింగారెడ్డి. కొమ్మినేని సతీష్. కొమ్మినేని రవీందర్. కొత్త కొమురవెల్లి.పొన్నేటి బాలాజీ. నియోజకవర్గ ఉపాధ్యక్షులు హరికృష్ణ మండల యూత్ అధ్యక్షులు సంపెట సురేష్ గౌడ్.మండల నాయకులు మాజీ ఎంపిటిసి నెమ్మది యాకన్న. తండా రాములు.రమేష్ రెడ్డి. %ాఖ% జానీ పాషా నవీన్ రెడ్డి .వెంకటనారయణ. మధుకర్ రెడ్డి. దుండి వెంకటేశ్వర్లు. యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బెల్లి సంపత్ పార్టీ మహిళా నాయకురాలు గిర్వాణీ. వీరన్న గ్రామపార్టీ అధ్యక్షులు అయిలయ్య లింగమూర్తి.బుచ్చయ్యలి. సంపేట అశోక్. బోర సురేష్.సందీప్ సంపత్.నవీన్. గనగాని రమేష్. అజయ్. గణేష్. యువరాజ్.మరియు నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

# దొంగ స్వాములు అరెస్టు

తొలి సమయం పెద్ద వంగర ఏప్రిల్02



పెద్దవంగర మండల పరిధిలోని ఉప్పరగూడెం గ్రామంలో గత ఫిబ్రవరి నెలలో స్వాములమని జ్యోతిష్యం చెప్పి మత్తు మందు కలిపిన బొట్టు పెట్టి స్పృహ కోల్పోయేలా చేసి బంగారపు చెవుల పుల్లలు మరియు మాటీలు 04 గ్రాములు విలువ అందాదా 24,000 గలవాటిని దొంగిలించిన వ్యక్తులు అయిన ఆలేటి గణేష్ తండ్రి సైదులు మరియు మోటం నాగరాజు తండ్రి రాములు, గ్రామం పల్లెగూడెం గ్రామం, ఖమ్మం రూరల్ మండలం ఖమ్మం జిల్లా పట్టుకొని వారి వద్దనుండి దొంగిలించిన బంగారు చెవుల పుల్లలు మరియు మాటీలు స్వాధీన పరుచుకొని ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి జైలు కు తరలించడం జరిగింది..

## ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ పై హెచ్చరిక బోర్డులను

# లెక్కచేయని లారీలు (వాహనాలు)


-కంటి తుడుపు హెచ్చరిక బోర్డులు

- ఫ్రెండ్లీ ట్రాపిక్ పోలీస్ లే కారణమంటున్న టౌన్ ప్రజలు




తొలి సమయం మహబూబాబాద్ మార్చి2:

కంటితుడుపు బోర్ధులకే పరిమితం అవుతున్న ట్రాఫిక్ పోలీసులు, కండ్ల ఎదుటే నిబంధనలకు నీళ్లు వొదులుతూ పట్టణ కేంద్రం లో లారీలు, బారీ వాహనాలు నర్సంపేట బై పాస్ నుండి వై ఎస్ ఆర్ విగ్రహం వరకు మరియు జ్యోతిరావు ఫులే విగ్రహం నుండి ఫ్లై ఓవర్ బ్రిడ్జి పైన నిలుపుతున్నారు.తూ తూ మంత్రాంగా అంగామాకే పోలీస్ లు పరిమితం అవుతున్నారు. ప్రమాదకరమైన చోట్లలో హెచ్చరిక బోర్డులు ఉన్నప్పటికీ వాటిని ఏమాత్రం లెక్క చేయకుండా ఇష్టారాజ్యాంగా లారీలను స్టాండ్ చేస్తున్నారు, ఇదంతా ట్రాఫిక్ పోలీస్ ల నిర్లక్ష్య ధోరణే కారణం అంటూ ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి,అలాంటి సంఘటనే బుధవారం ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ పై ఎంచక్కా పట్టపగలే ఓ లారీ ల్యాండ్ చేసిన సంఘటన చోటుచేసుకుంది, వేగంగా ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ పైకి వచ్చి పోయే వాహనాలకు ప్రమాదకరమైన ఇబ్బందులు ఎదురు అయ్యాయి కనుక లారీ నెంబర్ ప్లేట్ ఫొటోను చూసి అధికారులు వెంటనే స్పందించి సీరియస్ చర్యలు తీసుకోవాలని వాహన దారులు కోరుతున్నారు






## తోర్రుర్ రోహిత్ పిల్లల హాస్పిటల్ లో వైద్యం

# వికటించి నాలుగు నెలల బాలుడు మృతి

### వైద్యుల నిర్లక్ష్యంతో ప్రాణాలు కోల్పోయిన దుస్థితి



తొలి సమయం తొర్రూరు ఏప్రిల్ 2

రోహిత్ పిల్లల హాస్పిటల్ లో వైద్యం వికటించి 4 సంవత్సరాల బాలుడు మృతి చెందిన మహంకాళి అభిమన్యు తల్లి రజిత తండ్రి రామకృష్ణ ఉదయం సుమారు 11 గంటల ప్రాంతంలో కోరుకొండ పల్లి గ్రామం కేసముద్రం మండలానికి చెందిన బాలుడు వైద్య నిమిత్తం తొర్రూరు రోహిత్ హాస్పిటల్ కి తీసుకురాగా చెక్ చేసి ఇంజక్షన్ ఇచ్చిన ఐదు నిమిషాలలో బాలుడు మృతి చెందాడు ఇట్టి ఆసుపత్రి డాక్టర్ పై తగిన చర్యలు తీసుకోవాలి కోరుతున్నారు. శోకసంద్రంలో మునిగిన తల్లిదండ్రులు బంధువులు హాస్పిటల్ వైద్యం తప్పిదం శిశువు మృతితో కుటుంబంలో విషాదంరోహిత్ పిల్లల హాస్పిటల్ పై కుటుంబ సభ్యుల ఆగ్రహం హాస్పిటల్ వైద్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్ వైద్య సేవల లోపం మరో చిన్నారి ప్రాణం తీసింది తోర్రుర్ రోహిత్ పిల్లల హాస్పిటల్




## డిఎంహెచ్ఓ మర్యాద పూర్వకంగా

# కలిసిన తొర్రూరు గిరిజన నాయకులు

తొలి సమయం తొర్రూరు ఏప్రిల్ 2



మహబూబాబాద్ జిల్లా డిఎంహెచ్ఓ గా భూక్య రవి రాథోడ్ పదవి బాధ్యతలు స్వీకరించడం జరిగిన సందర్భంగా తొర్రూరు మండల గిరిజన సమన్వయకమిటి అద్యక్షులు ధరవత్ జయసింగ్ నాయక్ మరియు గిరిజన నాయకులు ధరవత్ బాలు శశి కలిసి సన్మానించడం జరిగింది

# నూతన జిల్లా ఆరోగ్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవి రాథోడ్‌కు టీఎన్జీఓస్ ఆధ్వర్యంలో సత్కారం



తొలి సమయం మహబూబాబాద్ మార్చ్ 2:

నూతన జిల్లా ఆరోగ్యాధికారి డాక్టర్ రవి రాథోడ్ ను జిల్లా టీఎన్జీవో ప్రెసిడెంట్ వడ్డెబోయిన శ్రీనువాసు ఆధ్వర్యంలో శాలువా తో సత్కరించి పూలబొకే అందించారు ఈ కార్యక్రమంలో వో నెంబర్ మమ్మీ నాగ బ్రహ్మాచారి మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఫోరమ్ సెక్రెటరీ శ్రీమతి మంగమ్మ మరియు వివిధ నాయకులు పాల్గొన్నారు

# సన్న బియ్యం పంపిణీ చేసిన గిర్దవార్ లస్కర్

తొలి సమయం తొర్రూరు ఏప్రిల్ 2

నిరుపేదల కడుపు నింపాలి. బియ్యం అక్రమ రవాణాను అరికట్టాలి అనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డుదారులకు ఉచిత సన్న బియ్యం పంపిణీ చేయాలని అత్యంత చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్ అన్నారు.పెద్దవంగర మండలం లోని వడ్డేకొతపెల్లి, పోచారం, తండా లో సన్న బియ్యం పంపిణీ చేశారు దేశంలోనే మొట్ట మొదటిసారిగా రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డిగారు పేద ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి పోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు సీతారాం నాయక్, కిసాన్ సెల్ అధ్యక్షులు కాలేర్ కరుణాకర్ గ్రామ పార్టీ అధ్యక్షులు మద్దెల యాకన్న, వేముల వెంకన్న, మద్దెల శ్రీనివాస్, జాటోత్ వెంకన్న, రేషన్ డీలర్లు మద్దెల వెంకన్న రేషన్ కార్డు లబ్ధిదారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ధర్నా



**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 2**

వరంగల్ ఓరుగన్ను లారీ ఓనర్స్ అసోసియేషన్ నర్సంపేట రోడ్డు గొర్రెకుంట ధర్మారం ఉన్న లారీ యజమానులు అందరూ () ఫెర్టిలైజర్ సంస్థ ముందు రోడ్డుపై లారీలను ఆపి ధర్నా చేయడం జరిగింది. ఈ ధర్నాలో సుమారు 100 మంది లారీ యజమానులు పాల్గొన్నారు.ఓరుగల్లు లారీ ఓనర్స్ అసోసియేషన్ లో గత తొమ్మిది నెలల నుండి ఎన్నికలు జరగనివ్వకుండా లారీ అసోసిషన్లో అనేక సమస్యలతో సతమతమవుతూ అసోసియేషన్ కు చెందిన 20 మంది లారీ యజమానులు ఎన్నికలు నిర్వహిస్తే ఓడిపోతామన్న ఉద్దేశంతో ఓరుగల్లు లారీ అసోసియేషన్ లో ఉన్నటువంటి వారికి సంబంధించిన లారీలను తీసుకొని వేరే అసోసియేషన్ పెట్టుకుంటామని లారీలు తీసుకొని గత 30వ తారీకు రోజున వెళ్లి వీరికి గల స్థానికంగా ఉన్న నాయకుల అండదండతో కాంట్రాక్టర్లకు ఫోన్లు చేసి బెదిరించి మా యూనియన్ కు రావలసిన లోడ్లను ఈ 20 మందికి ఇచ్చి ఎక్కువ మోతాదులో దీనిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న లారీ యజమానుల పొట్ట కొట్టి వారికి ఈరోజు వ్యాగిన్ వస్తే లారీ అసోసియేషన్ కు చెప్పవలసిన ఫెర్టిలైజర్ లోడ్లను ఈ 20 మందికి చెప్పి సుమారు 250 లారీలు ఉన్న లారీ యజమానులను నానా ఇబ్బందులు పెడుతుంటే ఈరోజు వారి లారీలు లోడ్లు నింపుకొని వస్తుంటే ఆవేజ్ ఫెర్టిలైజర్ లిమిటెడ్ నర్సంపేట రోడ్డు గొర్రెకుంట ధర్మారం వద్ద లారీలను ఎక్కడికక్కడే ఆపివేసి ధర్నా చేశారు అంతలోనే పోలీసులు వచ్చి నచ్చచెప్పి మేము మాట్లాడతాము అని తెలిపారు ఈ ఒక్క పూటకు ఆగండి అని వాళ్ళు మాకు చెప్పారు కావున దీని మీడియా ద్వారా మేము తెలియజేసేది ఏమనగా గత తొమ్మిది నెలల నుండి అధికార నాయకులు మేము వారితో పార్టీలో పని చేయలేదన్న ఉద్దేశంతో మమ్ములను గత తొమ్మిది నెలల నుండి నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారు కావున పత్రిక ద్వారా దయచేసి మా సమస్యను అర్థం చేసుకొని ఎవరైనా మాకు సహాయం చేస్తారు మా జీవితాలు బాగు చేస్తారని పత్రిక ద్వారా కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో ఓరుగల్లు లారీ ఓనర్స్ అసోసియేషన్ మరియు లారీ యజమానులము పాల్గొన్నారు.

## పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి..

**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 2**



ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వాతావరణ సమతుల్యత నీటి సంరక్షణ మాత్రమే కాకుండా పర్యావరణ పరిరక్షణ కూడా ఎంతో కీలకమని, మొక్కలు నాటడం ద్వారా వాతావరణ సమతుల్యత సాధించవచ్చని వివరించారు.. పరిశుభ్రత మరియు ఆరోగ్యం పాఠశాల పరిసరాలను హరితమయంగా మార్చడం ద్వారా విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించవచ్చని తెలిపారు.. నీటి సంరక్షణ ప్రాధాన్యత భూసారం పెంపొందించి వ్యవసాయాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో వాటర్ షెడ్ ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్లడం ఎంతో అవసరమని పేర్కొన్నారు..ప్రజల భాగస్వామ్యం ప్రతి గ్రామంలో ప్రజల సహకారంతో నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.. చెట్ల పెంపకం మొక్కలు నాటడం ద్వారా భవిష్యత్ తరాలకు మంచి పర్యావరణాన్ని అందించవచ్చని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు.. 1079 మంది లబ్ధిదారులకు వడ్డీలేని రుణాలు రూ. 2 కోట్లు 9 లక్షల 27 వేల చెక్కుల పంపిణీ..రాయపర్తి మండలంలోని మహిళలకు ఆర్థిక సహాయంగా 1079 మంది లబ్ధిదారులకు వడ్డీలేని రుణాలను రూ. 2 కోట్లు 9 లక్షల 27 వేల చెక్కుల రూపంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ స్వయం సహాయ సంఘాల అభివృద్ధికి మద్దతు: గ్రామీణ ప్రాంతాల్లో మహిళల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచేందుకు వడ్డీలేని రుణాలు అందించడం ముఖ్యమని పేర్కొన్నారు. ఆర్థిక స్వావలంబన స్వయం సహాయ సంఘాల ద్వారా మహిళలు స్వయం సమృద్ధి సాధించేందుకు ఈ రుణాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. వ్యాపార, ఉపాధి అవకాశాలు: లబ్ధిదారులు ఈ నిధులను వ్యాపారం లేదా ఇతర స్వయం ఉపాధి అవకాశాల కోసం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు..సహకారం మరియు ప్రోత్సాహం: ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి మహిళలకు అవగాహన పెంచడం, వీటిని సమర్థవంతంగా వినియోగించుకోవడం ఎంతో అవసరమని సూచించారు.. ఈ కార్యక్రమంలో డిఆర్డీఓ కౌసల్య దేవి, జిల్లా పంచాయతీ అధికారి కల్పన, జిల్లా హార్టికల్చర్ అధికారి, జిల్లా భూగర్భ జలాల అధికారి అశోక్, అధికారి సంగీత లక్ష్మీ, ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు, రైతులు, విద్యార్థులు, వివిధ శాఖల అధికారులు, యువ నాయకులు, పాల్గొని, పర్యావరణ పరిరక్షణ, నీటి సంరక్షణ, మహిళా సాధికారతపై అవగాహన కల్పించారు.

# హైదరాబాద్ జవహర్ నగర్ డంపింగ్ యార్డు ను పరిశీలించిన కలెక్టర్లు, కమిషనర్

**ఆధునిక టెక్నాలజీ తో చెత్త నుండి వేరు చేస్తున్న వివిధ పద్ధతుల పరిశీలన**

**జీడబ్ల్యూఎంసీ పరిధిలోనూ ఇదే తరహా విధానం అమలుకు యోచన**

**శుక్రవారం నాడు రాంపూర్ డంపింగ్ యార్డు ను పరిశీలించనున్న రాంకీ సంస్థ ప్రతినిధులు**



**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 2**

హనుమకొండ /వరంగల్: హైదరాబాద్ జిహెచ్ఎంసి పరిధిలోని జవహర్ నగర్ డంపింగ్ యార్డును హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే బుధవారం సందర్శించారు. జీహెచ్ఎంసీలో అమలవుతున్న ఘన వ్యర్థాల నిర్వహణ పద్ధతి, చెత్త నుంచి విద్యుత్తు తయారీ, చెత్త ట్రాన్స్ఫర్ తయారీ స్టేషన్లను వారు పరిశీలించారు. హైదరాబాద్ లోని వివిధ డివిజన్ల నుండి చెత్తను ఏ విధంగా తరలిస్తున్నారు, డంపింగ్ యార్డు వద్ద ఎలాంటి పద్ధతులను అనుసరిస్తు న్నారు, చెత్తను ఏ విధంగా రీసైక్లింగ్ చేస్తున్నారనే విషయాలను క్షేత్రస్థాయిలో ఇరువురు కలెక్టర్లు, కమిషనర్ అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌పై స్టడీ టూర్‌లో భాగంగా డంపింగ్‌యార్డ్‌ను సందర్శించిన కలెక్టర్లు అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. చెత్త నుండి వేరు చేయడానికి అనుసరిస్తున్న ఆధునిక పద్ధతులు, వ్యర్థ పదార్థాల ద్వారా వివిధ రకాల ఉత్పత్తి, నిర్వహణ గురించి కలెక్టర్లు, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ లకు ఘన వ్యర్థాల నిర్వహణ చేపడుతున్న రాంకీ సంస్థ ప్రతినిధులు వివరించారు. జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ కు ప్రతిరోజు వస్తున్న 1000 మెట్రిక్ టన్నుల చెత్త, సెగ్రిగేషన్, ఆ తదుపరి ప్రక్రియ గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాంకీ సంస్థ ప్రతినిధులు వివరించారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ పరిధిలోని వివిధ డివిజన్ల నుండి డంపింగ్ యార్డ్ కు వస్తున్న చెత్త, ఇతర వ్యర్థాలను ఏ విధంగా చేస్తే బాగుంటుందని సంస్థ ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లగా శాశ్వత పరిష్కారానికి ఉన్న అవకాశాలను పరిశీలించేందుకు వరంగల్ కు ఒక కమిటీని శుక్రవారం నాడు పంపించనున్నట్లు రాంకీ సంస్థ ప్రతినిధులు కలెక్టర్లకు వివరించారు. ఈ సందర్భంగా హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ చెత్తతో విద్యుత్తును ఉత్పత్తి చేయడం అద్భుతమని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని చెత్తను జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్‌కు తరలించి ఆధునిక టెక్నాలజీతో అద్భుతాలు సృష్టించడం అభినందనీయమని కలెక్టర్లు కొనియాడారు. జవహర్‌నగర్ డంపింగ్ యార్డులో చెత్త నుంచి కరెంట్, గ్యాస్‌ను తయారు చేస్తున్న విధానాన్ని పరిశీలించామని, ఇదే తరహాలో గ్రేటర్ వరంగల్ లో అభివృద్ధి చేస్తామని చెప్పారు.డంపింగ్‌యార్డ్‌లో కొత్త టెక్నాలజీతో చేస్తున్న అధ్యయనాలు బాగున్నాయని వారు ఈ సందర్భంగా కితాబిచ్చారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాంపూర్ డంపింగ్ యార్డు ను జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ వద్ద సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ నిర్వహణ బాధ్యతలను నిర్వహిస్తున్న రాంకీ సంస్థ ప్రతినిధులు శుక్రవారం సందర్శించనున్నారు. రాంపూర్ డంపింగ్ యార్డ్ వద్ద ఎలాంటి పద్ధతులను అనుసరిస్తే ఇబ్బందులు ఉండవనే అవకాశాలను పరిశీలిస్తారు.

# పేదల ఆకలిని గుర్తించిన మనసున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**దేశంలో సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం....**

**సన్న బియ్యం సద్వినియోగం చేసుకోవాలి.... దళారులకు అమ్ముకోవద్దు....**

**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 2**



రఘునాథపల్లి మండలం అశ్వరావుపల్లి, జాఫర్ గూడెం, రఘునాథపల్లి గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు. ఈ సందర్భంగా రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ..... ఆనాడు 2రూపాయలకు కిలో బియ్యం ఇచ్చి ఎన్టీ రామారావు గారు ఎలా గుర్తుండిపోయారో.... ఈ రోజు సన్న బియ్యం పంపిణీ చెస్తున్న సీఎం రేవంత్ రెడ్డి పేరు కూడా అదే స్థాయిలో గుర్తిండిపోతుందని అన్నారు. ఇప్పటి వరకు ఇచ్చిన దొడ్డు బియ్యం అక్రమ మార్గల్లో రాష్ట్రం దాటి, దేశం దాటి పోతున్న నేపథ్యంలో ప్రభుత్వం అందించే బియ్యం పేదల కడుపు నింపాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతీ కుటుంబానికి ఒక్కరికీ 6కిలోల చొప్పున ఉచిత సన్న బియ్యం పంపిణీ పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని సాహసం తెలంగాణ ప్రభుత్వం చేసిందని అన్నారు. సన్న బియ్యం పంపిణీ లో ఎలాంటి అవినీతి, అక్రమాలకు తావు లేకుండా అధికారుల పర్యవేక్షణ ఉండాలని సూచించారు. నియోజకవర్గ అభివృద్ధి ని గత పాలకులు పట్టించుకోలేదని అన్నారు. తాను ఎమ్మెల్యే గా ఎన్నికైన నాటి నుండి ప్రతీ రోజు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నాని వెల్లడించారు. కరువు మండలాలగా ఉన్న రఘునాథపల్లి, లింగాల ఘనపూర్ మండలాలకు గోదావరి జలాలు తీసుకువచ్చానని తెలిపారు. ఎన్నికల సమయం లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు కాలువల వెంట తిరుగుతూ అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ కాలువల నిర్మాణం, పూడికతీత, చెట్ల తొలగింపు వంటి పనులను వేగవంతం చేసి ఈ రోజు జీడికల్ వరకు గోదావరి జలాలు తీసుకురాగాలిగమని అన్నారు. మరో ఏడాది కాలంలో నియోజకవర్గం లోని ప్రతీ ఎకరానికి సాగు నీరు అందించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. నియోజకవర్గ అభివృద్దే నా ఏకైక ఎజెండా అని, నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసే వరకు విశ్రమించనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి చర్చలకు సిద్ధం..

## మావోయిస్టుపార్టీ అభయ్ పేరున లేఖ విడుదల

**చర్ల, ఏప్రిల్ 02**

భద్రతా బలగాలు మావోయిస్టులు పై అనుసరిస్తున్న వరుస ఎన్కౌంటర్ ల నేపథ్యంలో మార్చ్ 28 వ తేదీన మావోయిస్టులు పార్టీ అభయ్ పేరున ఒక లేక విడుదల చేసారు .ఛత్తీస్‌గఢ్‌లో నిరంతరం కొనసాగుతున్న నక్సల్ వ్యతిరేక ఆపరేషన్ ప్రభావం , నక్సలిజంపై ప్రభుత్వం అనుసరిస్తున్న దూకుడు విధానం ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తోంది .ఈ ఎన్‌కౌంటర్లలో ఆ సంస్థ భారీ నష్టాలను చవిచూసింది మరియు అనేక మంది అగ్ర నాయకులు మావోయిస్టు కార్యకర్తలు మరణించారు. ఇది కాకుండా, పెద్ద సంఖ్యలో నక్సలైట్లు లొంగిపోయి జన జీవన స్రవంతిలో చేరాలని నిర్ణయించుకున్నారు.ఈ సంఘటనలన్నింటి మధ్య, మావోయిస్టులు ఇప్పుడు ఒక పెద్ద అడుగు వేసి ప్రభుత్వం నుండి కాల్పుల విరమణను డిమాండ్ చేశారు. శాంతి చర్చలకు సంసిద్ధతను వ్యక్తం చేశారు. కొనసాగుతున్న 'కాగర్ ఆపరేషన్' కింద గిరిజనులు పార్టీ కార్యకర్తలు హింసకు గురవుతున్నారని పార్టీ కేంద్ర కమిటీ విడుదల చేసిన పత్రికా ప్రకటనలో పేర్కొంది. ఈ ఆపరేషన్ ఆపాలని మావోయిస్టులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.

**పత్రికా ప్రకటనలో ఏమి వచ్చింది ?:**

మార్చి 28న విడుదల చేసిన ఈ పత్రికా ప్రకటనలో, కేంద్రంలోని బ్రాహ్మణవాద హిందూత్వ ఫాసిస్ట్ ప్రభుత్వం జనవరి 2024 నుండి 'కాగర్' పేరుతో గిరిజన ప్రాంతాలలో యుద్ధం చేస్తోందని మావోయిస్టులు ఆరోపించారు. దీని కింద, సాధారణ గిరిజనులు, పార్టీ నాయకులు, పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పీఎల్‌జిఏ) సభ్యులు మరియు సాధారణ పౌరులు లక్ష్యంగా చేసుకుం టున్నారు అని వారు దీనిని జాతి నిర్మూలన అని పిలుస్తున్నారు. ఈ 'కాగర్ యుద్ధం'లో 400 మందికి పైగా పార్టీ కార్యకర్తలు




మరణించారని అధికార ప్రతినిధి 'అభయ్'ను ఉటంకిస్తూ విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. వీరిలో మూడింట ఒక వంతు మంది సాధారణ గిరిజన పౌరులు. రాజ్యాంగ అనుమతి లేకుండా ప్రభుత్వం సైన్యాన్ని ఉపయోగిస్తోందని, ఇది రాజ్యాంగ ప్రాథమిక స్ఫూర్తికి విరుద్ధమని ఆ ప్రకటన ఆరోపించింది.ఈ ప్రతిపాదనలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సానుకూల వైఖరి తీసుకుంటే, వెంటనే కాల్పుల విరమణ ప్రకటించడానికి పార్టీ సిద్ధంగా ఉందని పత్రికా ప్రకటనలో పేర్కొంది.ఈ పత్రికా ప్రకటన మరియు ప్రతిపాదనలపై ఇప్పటివరకు కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వం నుండి అధికారిక స్పందన రాలేదు. అయితే, గతంలో ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం మావోయిస్టులతో చర్చలు జరపడానికి సిద్ధంగా ఉందని చెప్పింది,

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101